# కష్టాలను పంచుకుందాం...

ఎక్కడి జర్మనీ... ఎక్కడి భారతదేశం. మన దేశంలోని ప్రజల కష్టాలు ఓ జర్మనీ వాసుడిని కదిలించాయి. మన పేదల కన్నీళ్లు ఆయన గుండెను తడిమాయి. మనవారి బతుకులు ఆయన మనసులో ముద్ర వేసుకున్నాయి. అంతే... ఆయన ఈ కర్మభూమికి వచ్చి సేవ మొదలుపెట్టారు. చదువుకోలేని వారికి, వైద్యం చేయించుకునే స్థోమత లేక చనిపోవడానికి సిద్ధంగా ఉన్న వారికి సాయపడ్డారు. జిల్లాలోని బొబ్బిలితో ఆయన సాన్నిహిత్యం చాలా ఎక్కువ. ఇక్కడే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. హ్యాండ్ ఇన్ హ్యాండ్ అనే సంస్థను స్థాపించి మనవారి కన్నీళ్లు తుడుస్తున్న ఆ వ్యక్తి పేరు ఎల్మర్ జంగ్. ఆయన బుధవారం బొబ్బిలిలో విలేకరులతో మాట్లాడారు. ఆయన అనుభవాలు ఆయన మాటల్లోనే...



జీవితం ఇచ్చిన ఎల్మర్‌జంగ్‌తో పోలినాయుడు

బొబ్బిలి, న్యూస్‌లైన్:

ఆస్ట్రియాలో నాతో పాటు చదువుకున్న కేరళకు చెందిన జోషప్ అనే మిత్రుడి ఆహ్వానం మేరకు 1985లో భారత దేశానికి వచ్చాను. కేరళ, కొచ్చిన్‌తో పాటు చెన్నైలోనూ పర్యటించాను. అప్పుడు ఈ దేశంలోని పేదరికాన్ని కళ్లారా చూశాను. అప్పుడే నాకు అనిపించింది ధనికులంతా పేదలను ఆదుకోవాలి అని. 'పంచుకుంటూ జీవించు... ఒకరికి ఒకరు సాయపడు' అనే నినాదంతో హ్యాండ్ ఇన్ హ్యాండ్ సొసైటీని చెన్నై ప్రధాన కేంద్రంగా స్థాపించాను. క్షేత్ర స్థాయిలో పేదల అవసరాలను గుర్తించడం, వారికి సేవలు అందించడమే ప్రధానంగా పెట్టుకున్నాం. ఈ దేశంలో పేదలు ఇళ్లు లేకుండా అనుభవిస్తున్న తీరును ఫొటోలు, వీడియోల రూపంలో మా దేశంలోని మిత్రులకు చూపిస్తాను. వారంతా ఒక్కొక్కరిని దత్తత తీసుకొని అతి తక్కువ ఖర్చుతో ఇళ్లను నిర్మించడానికి ముందుకు వస్తున్నారు. ఒక్కొక్కరు 7 వందల యూరోలు అంటే 45 వేల రూపాయలను అందిస్తుండడంతో ఇప్పటివరకూ 8 వందల ఇళ్లను సంస్థ తరపున కట్టించాం. ఒక్క విజయనగరం జిల్లా బొబ్బిలి పరిసర ప్రాంతాల్లోనే దాదాపు మూడు వందల ఇళ్ల వరకూ కట్టి పేదలకు ఇచ్చాం. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి దగ్గరలో ఉండే మల్లాపూర్ అనే గిరిజన తండాలో 46 ఇళ్లతో పాటు వ్యక్తిగత మరుగుదొడ్లను కూడా నిర్మించాం. అక్కడ నీటి సదుపాయం కూడా కల్పిస్తున్నాం. అలాగే హైదరాబాద్ దగ్గర గూడురులో ఏడు ఎకరాల స్థలంలో ఒక వైపు వ్యవసాయం మరో వైపు రెండు ఎకరాల్లో ఆస్పత్రిని నిర్మించి 15 గిరిజన తండాల వారికి ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నాం. కనేసి రోడ్డు పక్కన, చెత్త కుండీల్లో వదిలేస్తున్న చిన్న పిల్లలను సంరక్షించాలనే ఉద్దేశంతో బెంగళూరులో చైల్డ్ హోంను వచ్చే నెలలో ప్రారంభిస్తున్నాం. వృద్ధులకు వైద్యం, బియ్యం, దుస్తులు, నిరుద్యోగులకు ఆర్థిక సహాయంతో ఉపాధి, అనాథ పిల్లలకు వసతితో పాటు విద్యను అందించడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇలాంటి సేవా కార్యక్రమాలకు ప్రభుత్వాలు ముందుకు రావడం లేదు. లేనివారిని ఉన్నవారే ఆదుకోవాలి.



పేదలకు బియ్యం పంచుతూ...

- 'పంచుకుంటూ జీవించు' నినాదంతో సేవా కార్యక్రమాలు
- ఉన్నత చదువులు చదివిస్తూ పేదలకు అండగా జర్మనీ వాసి



'నా పేరు గొర్లె పోలినాయుడు. నా తల్లిదండ్రులు ఇద్దరూ వ్యవసాయ కూలీలు. నేను పదోతరగతి పూర్తి చేసి ఇంటర్ చేయడానికి స్థోమత సరిపోక ఖాళీగా ఉండేవాడిని. ఒక రోజు మా ఊరులో తెల్లదొర( విదేశీయుడు) వచ్చి చెట్టు కింద సమావేశం పెట్టారు. ఆయన వచ్చాడని నేను కూడా వెళ్లాను. మీటింగు అవుతున్నంత సేపు ఆయన నన్నే పరిశీలిస్తున్నారు. మీటింగు అయ్యాక నా దగ్గరకు వచ్చి నా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు వల్ల చదువుకు ముందుకు వెళ్లలేకపోతున్నానని చెప్పగా స్వయంగా మా ఇంటికి వచ్చి పరిస్థితి చూశారు. 'పిల్లాడిని ఉన్నత చదువులు చదివిస్తా.. పంపిస్తారా' అని మా అమ్మానాన్నలను అడిగారు. దానికి వారు సరే అనడంతో బొబ్బిలి రాజా కళాశాలలో ఇంటర్, డిగ్రీ చదివించగా, గోకుల్ కళాశాలలో ఎంబీఏ చదివించారు. హైదరాబాద్ హెచ్‌సీఎల్‌లో పనిచేశాను. ఇప్పుడు ఇనిస్టిట్యూట్ బ్యాంకు పెర్సనల్ సెలక్షనులో రిటెన్ టెస్టు అయ్యింది. ఆయన ఆ రోజు నన్ను పలకరించకపోతే నేను మా ఊర్లోనే ఉండిపోయేవాడిని.' ఇది కేవలం ఒక్కరి అభిప్రాయం మాత్రమే. ఎల్మండ్ వద్ద పోలినాయుడు వంటి వారు దాదాపు మూడు వందల మంది వరకు ఉన్నారు. వారంతా ఎల్మండ్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని చెబుతున్నారు.



ఊర్లు ఊగిపోయేలా... వీధు
బార్లను తలపించేలా సర్కా
వారు మద్యాన్ని జనం గొం
పోస్తున్నారు. లాటరీ పద్ధతి
మరీ మర్యాదగా కిక్కు ఎక్కి
న్నారు. వారి ఖజానాను నిం
కుంటున్నారు. ఆదాయమే
మావధిగా ఆలోచించే లిక్క
సిండికేట్ మా రాజులు గ్లాసు
కొట్టుకుంటూ ఛీర్స్ చెబుతు
న్నారు. ప్రభుత్వం మాటకు
తందానా అంటూ పాట పా
న్నారు. ఫలితంగా పేదల ఇ
గుల్లవుతున్నాయి. గుడిసెల్లో
వల చిచ్చులు రేగుతున్నాయి
పరిస్థితి కొందరు మహిళలను
పోరాటం వైపు నడిపించింది
'బెల్టు తీయకుంటే బెండు తీ
అనేలా చేసింది. మద్యం గొ
కట్టు దుకాణాలపై మహిళలు
గబడుతున్నారు. ఇంటిని బ
చేసుకోవడానికి పోరాటానికి
తున్నారు.

శృంగవరపుకోట, న్యూస్‌లైన్:

వీధుల్లో, కూడళ్లలో, శివార్ల
లవిడిగా మద్యం షాపులు ఉండడంతో
రాయుళ్లు రెచ్చిపోతున్నారు. పగలు,
లేకుండా తాగి ఒళ్లు, ఇళ్లు గుల్ల చే
న్నారు. ఈ పరిస్థితిని నివారించడానికి
నడుం బిగించారు. మద్యం దు
పోరుకు సిద్ధమయ్యారు. ఎస్.కోట ప
స్థానిక పెద్దవీధి మహిళలు గొలుసు

## పెదపెంకి వెలుగు ది

- ఉచితంగా 50 కంటి శిబిరాలు
- 1000 మందికి కంటిచూపు

పెదపెంకి(బలిజిపేట), న్యూస్‌లై

తోటివారికి సాయపడడంలో
ఉంటుంది. వారి కష్టానికి స్పందిస్తే
మనసు తేలికవుతుంది. ఈ సూ
ముందుకెళుతున్నారు ఈర్ల సంజీవినా
ఉచిత నేత్రవైద్య శిబిరాలు నిర్వహిస్తూ
లేని వారు జీవితాల్లో వెలుగు నింపు
యన.పదివేల జనాభా గల పెదపెంకి
లో చాల మంది వృద్ధులు, యువకుల
చూపు మందగించింది. గ్రామానికి
శాంతి యువజన సంఘం అధ్యక్షుడ
సంజీవి నాయుడు వారందరికీ కంటి
తెప్పించాలని నడుం బిగించారు. 20
చి గ్రామంలో పదేళ్లుగా 50 కంటి శి
నిర్వహించి సుమారు 1000మందికి
కలిగించారు. సొంత డబ్బులతో శి
ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు వెలుగు
అయ్యారు. విశాఖపట్నానికి చెందిన
ఫౌండేషన్, సాలూరుకు చెందిన
ఆస్పత్రులను రప్పించి చికిత్స చేయిస్తు